# వరల్డ్ షూటింగ్ ఛాంపియన్ మేఘనకు శుభాకాంక్షలు

3వ పేజీలో..



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 08, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## తెలంగాణ ప్రజల కల నెరవేర్చిన కేసీఆర్

- స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ
- దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

3వ పేజీలో..





## బీసీలపై కేసీఆర్‌ది సవతి తల్లి ప్రేమ

2లో

- కుల వృత్తులకు రుణ సాయం భారీ మోసం
- కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ తో కేసీఆర్ ఆగమాగం
- గతంలో వచ్చిన అప్లికేషన్ల రద్దులో ఆంతర్యం ఏంటో
- కుల ధ్రువీకరణ పత్రం రావాలంటే నెల రోజులు
- ఆదాయ పత్రానికి వారం రోజులు
- ఆర్థిక సాయం దరఖాస్తుకు 13 రోజులే గడువు
- బిసిల పై ప్రేమ నా లేక ఎన్నికల స్టంటా
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ధ్వజం
- 25న ఖమ్మంలో పీపుల్స్ మార్చ్ ముగింపు సభ
- ప్రతి ఒక్కరూ సభను విజయవంతం చేయాలి

## భవిష్యత్తులో ఖమ్మం గడ్డపై అంతర్జాతీయ.. మహిళా టీ20 క్రికెట్ పోటీలు

3వ పేజీలో..




## చెరువుల పండుగను సమిష్టి కృషితో విజయవంతం చేయాలి

2లో

- కలెక్టర్ వి.పి. గౌతమ్



## 11న కవి సమ్మేళనం

ఖమ్మం, జూన్ 7: కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 11న (ఆదివారం) లకారం ట్యాంక్ బండ్ వద్ద కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పదేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని, తెలంగాణ అస్తిత్వాన్ని కవితల రూపంలో వ్రాయాలని ఆయన అన్నారు. ఈ నెల 11న జరిగే కవి సమ్మేళనంలో పాల్గొన్న కవుల పద్యాలు, కవితలలో ఉత్తమ ఐదింటిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికయిన ఉత్తమ వచన, పద్య కవితలకు మొదటి బహుమతిగా రూ. 1,00,116 లు, రెండవ బహుమతిగా రూ. 75,116 లు, మూడవ బహుమతిగా రూ. 60,116 లు, నాలుగో బహుమతిగా రూ. 50,116 లు, ఐదో బహుమతిగా రూ. 30,116 లు ఇస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో కవి సమ్మేళనం నిర్వహణకు కేంద్రీయ సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ మెంబర్ బెల్లంకొండ ప్రసేన్ ను కోఆర్డినేటర్ గా, ఎస్ఆర్%బిజిఎన్ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రావులపాటి సీతారామారావు ను కో-కోఆర్డినేటర్ గా నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి కవి సమ్మేళనంలో పాల్గొనదలచే కవులు తమ పేరు, వివరాలను ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు, ఐడిఓసి లోని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో గాని, అదనపు పౌరసంబంధాల అధికారి ఫోన్ నెంబర్ o91 73967 64337 కు చేసి గాని నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## బీసీ కుల, చేతి వృత్తుల వారు ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులను సమర్పించాలి

ఖమ్మం, జూన్ 7: కెరటం న్యూస్

ఈ నెల 20 లోపు బీసి కుల, చేతి వృత్తుల వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులను ఆన్ లైన్ లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిందని, బిసి కులవృత్తులు, చేతివృత్తులు చేసుకునే ప్రజలు ఆన్ లైన్లో https://tsobmmsbc.cgg.gov.in నందు జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుదారుల అర్హత వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్యలో ఉండాలని, వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక లబ్ది పొందిన వారు ఈ ఆర్థిక సహాయానికి అనర్హులని ఆయన తెలిపారు. బీసి కులవృత్తులు, చేతి వృత్తుల ఆర్థిక సహాయం కోసం అర్హత కలిగిన లబ్దిదారులు ఆన్ లైన్ నందు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు పాస్ బుక్ జత చేస్తూ జూన్ 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చెరువుల పండుగను విజయవంతం చేయాలి

కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, జూన్ 7: కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు (గురువారం) చేపట్టే చెరువుల పండుగను అధికారులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధిక, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, ఇర్రిగేషన్ డిఇ లతో, కలెక్టర్ కార్యక్రమ సన్నద్ధం పై సమీక్ష చేపట్టి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ది ఉత్సవాల్లో చెరువుల పండుగ 363 చోట్ల నిర్వహించనున్నందున విస్తృత పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. పక్కాగా కార్యాచరణ చేసి అమలుచేయాలని, బుధవారం రాత్రికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో, గ్రామ ప్రత్యేక అధికారులు, ఇర్రిగేషన్ అధికారులు ఆయా గ్రామాల్లో బస చేసి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఇర్రిగేషన్ సిఇ శంకర్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, సర్వే అండ్ ల్యాండ్ ఏడి శ్రీనివాసులు, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ స్వామి, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసిలపై కేసీఆర్‌ది సవతి తల్లి ప్రేమ




**కుల వృత్తులకు రుణ సాయం భారీ మోసం**

**కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ తో కేసీఆర్ ఆగమాగం**

**గతంలో వచ్చిన అప్లికేషన్ల రద్దులో ఆంతర్యం ఏంటో**

**కుల ధ్రువీకరణ పత్రం రావాలంటే నెల రోజులు**

**ఆదాయ పత్రానికి వారం రోజులు**

**ఆర్థిక సాయం దరఖాస్తుకు 13 రోజులే గడువు**

**బిసిల పై ప్రేమ నా లేక ఎన్నికల స్టంటా**

**నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ధ్వజం**

**25న ఖమ్మంలో పీపుల్స్ మార్చ్ ముగింపు సభ**

**ప్రతి ఒక్కరూ సభను విజయవంతం చేయాలి**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలో ఉన్న బీసీలపై కేసీఆర్ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ధ్వజమెత్తారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన, అత్యంత వెనుకబడిన వర్గాల వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పరిష్కారం చూపకుండా వాటిని రద్దుచేసి కుల వృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అంటూ కొత్త మోసానికి బిఆర్ఎస్ ప్రభుత్వం తెరలేపిందని విమర్శించారు. గతంలో పెట్టుకున్న దరఖాస్తులను రద్దు చేసిన ప్రభుత్వం గతంలో 50,000 ఆర్థిక సాయం పొందిన వారిని అనర్హులుగా ప్రకటించడం విడ్డూరం అని అన్నారు. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే ప్రతి ఒక్క బిసి కుటుంబానికి రుణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుండడంతో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ తో పాటు త్వరలో ప్రవేశ పెట్టబోతున్న బీసీ డిక్లరేషన్తో కెసిఆర్ ఆగమాగం అవుతున్నాడని ఎద్దేవా చేశారు. ఆగమేఘాల మీద మంగళవారం రోజున బీసీ సంక్షేమానికి కెసిఆర్ మంగళం పాడారని ఆరోపించారు. మంగళవారం రోజున ఇచ్చిన జీవో చూస్తే అసలు ఈ పథకం అమలు అవుద్దా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.కుల ధ్రువీకరణ పత్రం పొందాలంటే రెవెన్యూ కార్యాలయంలో 30 రోజుల సమయం పడుతుందని, ఆదాయ ధ్రువీకరణ పత్రం పొందాలంటే వారం రోజులు సమయం పడుతుందని అన్నారు. కానీ రుణ సాయం కోసం ధరఖాస్తు చేయడానికి ఇంకా 13 రోజులే గడువు ఇవ్వడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బీసీలపై కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరు పాలకు దూడను ఇప్పి గేదెను తన్నమనదంలా ఉందని ఆరోపించారు.కేసీఆర్ కు బిసిలపై చిత్త శుద్ధి ఉంటే పారదర్శకంగా అందరికీ రుణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ఈ నెల 25న ఖమ్మంలో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని ఈ సభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అతిరథ మహారథులు, ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పట్టణ, నగర నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్య వాదులు, మానవతా వాదులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్లు సైదులు నాయక్, వెంకటేశ్వర్లు, బాణాల లక్ష్మణ్, బాలాజీ నాయక్, కొప్పెర ఉపేందర్ లు మాట్లాడుతూ..పీపుల్స్ మార్చ్ ముగింపు సభ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో 2వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు,5 వ డివిజన్ కార్పొరేటర్ పల్లేబోయిన భారతీ చంద్రం, 29 వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర సరిత ఉపేందర్, నగర బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, రఘునాథ పాలెం మండల అధ్యక్షులు భూక్య బాలాజీ, మైనారిటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బి హెచ్ రబ్బానీ, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ముజాహిదీన్ హుస్సేన్, కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొంటేముక్కుల నాగేశ్వరరావు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, ఏసబాయిన శ్రీశైలం, తది తరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు భూపంపిణీకి చర్యలు వేగవంతం చేయాలి






ఖమ్మం, జూన్ 7: కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 9న సంక్షేమ దినోత్సవం రోజున ఇండ్ల స్థలం లేని నిరుపేదలకు భూపంపిణీ కి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని తహశీల్దార్లతో నివాస స్థలాల పట్టాల పంపిణీ, బిసి కుల, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 58 ఎకరాల స్థలం నివాస స్థలాల పట్టాల పంపిణీకి గుర్తించినట్లు తెలిపారు. నివాస స్థలాల కేటాయింపుకు జిల్లాలో 4526 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. దరఖాస్తుల పరిశీలన పూర్తి పారదర్శకంగా చేపట్టి, అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంపిణీకి అసైన్ చేయని, ఉపయోగంలో లేక ఖాళీగా ఉన్న స్థలాలు పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. సంక్షేమ దినోత్సవం నాటికి అర్హులకు పట్టాల పంపిణీకి చర్యలన్ని పూర్తి చేసి, సిద్ధంగా ఉండాలన్నారు. బిసి కుల, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం క్రింద రూ. లక్ష చెక్కుల పంపిణీని ముఖ్యమంత్రి సంక్షేమ దినోత్సవం రోజున ప్రారంభిస్తారని, అదేరోజు మండలానికి 20 మంది చొప్పున అర్హులను గుర్తించి, వారికి రూ. లక్ష ఆర్థిక సహాయానికి ఓబిఎం ఎస్ లో నమోదుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ పూర్తి చేసి, అర్హులకు లబ్ధి చేకూరేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, సాంఘీక సంక్షేమ శాఖ డిడి కె. సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, కలెక్టరేట్ పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, రాంబాబు, డిటి రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల కల నెరవేర్చిన కేసీఆర్





## స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ

### దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

వనం నాగయ్య, కెరటం న్యూస్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరంలో ఘనంగా జరిగిన నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి సంబరాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా సమావేశం ఉద్దేశించి మాట్లాడారు. స్వచ్ఛమైన మంచి నీరు ఇంటింటికి అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్న కేసీఆర్ పథకంపై కొందరి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు మూర?ంగా విమర్శిస్తున్న వ్యక్తులంతా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వివిధ శాఖల పరంగా అధికారులు స్పష్టంగా తెలుపుతున్న అభివృద్ధి లెక్కలు చూసైనా సిగ్గుపడాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్ష, పట్టుదలతోనే తెలంగాణ కలలన్నీ సాధ్యమవుతున్నాయని అన్నారు.దముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో నీళ్లు, నిధులు, నియమకాల సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర రాష్ట్రాన్ని సాధించుకున్న అనాది కాలంలోనే రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నిలుపుకోగలిగాం అని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలిపారు. తెలంగాణ ప్రజల నీటిగోస తెలిసిన నేత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందించాలి లక్ష్యంతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల అందించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందిస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని వారు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచాయి. ఇప్పటికే అనేక రాష్ట్రాలు ఈ కార్యక్రమాలను ఇతర పథకాల పేరుతో అమలు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చెరువులను ఆధునికరణ చేసుకున్న విజనరీతో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర భూగర్భ జలాలు ఎవరు ఊహించని స్థాయిలో పెరిగాయి అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అంకితాభావంతో పనిచేసే అద్భుతమైన ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం సాధించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆశయాల సాధనకై నిరంతరం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నీటిపారుదల మరియు ఆయకట్ట ఖమ్మం నియోజవర్గ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన బుక్లెట్ ని వారు ముఖ్య అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీరజ గారు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ సురభి గారు మరియు ఖమ్మం నగర కార్పొరేటర్లు మరియు నీటిపారుదల శాఖ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# వరల్డ్ షూటింగ్ ఛాంపియన్ మేఘనకు శుభాకాంక్షలు

### ఆమె మరిన్ని విజయాలు సాధించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించిన ఎంపీ రవిచంద్ర

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



వరల్డ్ షూటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో బంగారు పతకం సాధించిన సాధుల మేఘనకు,ఆమె తల్లీదండ్రులు శ్రీలత, సారంగపాణి (ఏసీపీ)రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.జర్మనీలో జరిగిన ఈ పోటీలలో ఆమె విశేష ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని గెల్చుకుని భారతదేశ పేరు ప్రఖ్యాతలను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పడం హర్షనీయమన్నారు.మేఘన తెలంగాణ ముద్దుబిడ్డ కావడం మనందరికి గర్వకారణం అన్నారు.భవిష్యత్తులో మేఘన మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షిస్తూ తన ఆశీస్సులు అందజేశారు.

## భవిష్యత్లో ఖమ్మం గడ్డపై అంతర్జాతీయ..

# మహిళా టి 20 క్రికెట్ పోటీలు

### భారత కీర్తి పతాకాన్ని ఉద్యమగుమ్మం క్రీడాఖమ్మంగడ్డపై ఎగురవేయడమే నాధ్యేయం..

### యువమ్ అద్వర్య%శీ%లో ముగిసిన క్రికెట్ పోటీలు..

### విన్నర్ గా మహారాష్ట్ర, రన్నర్ గా ఉత్తరాఖండ్..

### ఉష్ణోగ్రతల సమయవిరామాల్లో డే అండ్ నైట్ ఫ్లడ్ లైట్ల వెలుతురులో ఆద్యంతం కొనసాగి...ముగిసిన క్రికెట్ టోర్నమెంట్స్...

### వ్యయప్రయాసలు కాదు అంతర్జాతీయ పోటిల నిర్వహణనాలక్ష్యం.బీడాక్టర్ కూరపాటి ప్రదీప్..

ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్




ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో గత వారం రోజులుగా అంతర్జాతీయ స్థాయిని తలపించే విధంగా జాతీయస్థాయి మహిళ టి20 క్రికెట్ టోర్నమెంట్స్ కన్నుల పండుగగా సాగింది... ఓవైపు 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ.. భానుడి ఉగ్రరూపం కనిష్టస్తాయికి వచ్చినఅనంతరం సాయంత్రం పూట ఫ్లడ్ లైట్ల వెలుతురులో డే అండ్ నైట్ క్రికెట్ మ్యాచ్లను నిర్వాహకులు యువమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ పర్యవేక్షణలో టి20 మహిళా క్రికెట్ పోటీలు ఆహ్లాదభరిత వాతావరణం లో మంగళవారం క్రికెట్ పోటీలు ముగిశాయి.. ప్రథమ స్థానంలో మహారాష్ట్ర జట్టు విజయం సాధించగా ద్వితీయ స్థానంలో ఉత్తరఖా%శీ%డ్ జట్టు నిలిచింది.. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి మహిళా టి20 క్రికెట్ పోటీల నిర్వహనే తన లక్ష్యమన్నారు.. కోవిడ్ కు ముందు కోవిడ్ తర్వాత కూడా బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ దేశాలకు చెందిన మహిళ క్రీడాకారులు గతంలో ఖమ్మం గడ్డపైన ఆడిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు.. రాబోవురోజుల్లో అంతర్జాతీయ స్థాయి మహిళా టీ 20 క్రికెట్ పోటీలను నిర్వహించి భారత కీర్తి పతాకాన్ని తెలంగాణలోని ఖమ్మం జిల్లా గడ్డపై ఎగరవేయాలనేదే తన అభిలాశా అని పేర్కొన్నారు.. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన %ణూణూ% పరంధామరెడ్డి, కార్ ఇన్ షోరూమ్ అధినేత మహమ్మద్ అజీమ్, కోచ్ మతీన్, సహాయకులు సాంబమూర్తిలకు డాక్టర్ కూరపాటి కృతజ్ఞతలు తెలిపారు

# కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న మోడీ ప్రభుత్వం : సిపిఐ


ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

పేద ప్రజలను విస్తరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కొమ్ముగాస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు అన్ని వర్గాల ప్రజలు సమాయత్తం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు బుధవారం రామ నరసయ్య నగర్ అన్నవరం తుమ్మల పల్లి తనికెళ్ళ అమ్మ పాలెం చిన్న గోపతి పెద్ద గోపతి గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో వారు పాల్గొని ప్రసంగించారు జూన్ 11 వ తారీకు కొత్తగూడెంలో సాయంత్రం మూడు గంటలకు జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను కొణిజర్ల మండలం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదయాలని వారు తెలిపారు దేశంలో రాష్ట్రంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ వివిధ వస్తువులు ధరలు పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడదని రైతులకు రుణమాఫీ అమలు చేయటంతో అనేక ఇబ్బందులు రైతులు పడుతున్నారని వారి ఆరోపించారు ప్రజా వ్యతిరేక పాలన ప్రతిఘటించేందుకు కొత్తగూడెంలో జరిగే సిపిఐ మహాగర్జన సభ ద్వారా ప్రభుత్వాలను నిలదీద్దామని వారు తెలిపారు ప్రభుత్వ పాలకుల స్వార్థ ప్రయోజనాలు వల్ల ప్రజలకు రక్షణ లేదని అరాచక శక్తులు దోపిడీ దారులు రాజ్యమేలుతున్నారని వారు ఆరోపించారు వీరితోపాటు సిపిఐ మండల నాయకులు కంప సాటి వెంకన్న గు గు లోతు శ్రీను మంగిలాల్ అజ్మీర బాలాజీ కట్ల సత్యం గడల శ్రీనివాసరావు గు నగంటి లక్ష్మి నారాయణ మునిగ కోటి కొల్లి నాగభూషణం యాస వెంకటేశ్వర్లు సీతారాములు వీరభద్రం ఎస్ కే సైదులు బుక్య శోభన్ లక్య తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిస్టు మణిపూస..

# కా.నర్వనేని సత్యం

### కష్టజీవుల పక్షపాతిగా ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం..



- దళితులకు ఆలయ ప్రవేశం కల్పించిన ధీశాలి..
- రైతుల పక్షాన రణం చేసిన పోరాటయోధుడు..
- ధనిక రైతు కుటుంబంలో పుట్టినా జీవితాంతం పేదలకు కొండంత అండ

వనం నాగయ్య-కెరటం న్యూస్

అది 2016 సంవత్సరం నవంబర్‌లో చెరుకు రైతు ఉద్యమం ప్రారంభమైంది.. ఖమ్మం జిల్లా కల్లూరు కాకతీయ షుగర్స్ యాజమాన్యం ధర పెంపుదల లేకుండా క్రషింగ్ ప్రారంభం చేసింది. వైరా, తదితర ప్రాంతాల నుంచి రైతు సంఘం నాయకులు, కార్యకర్తలతో కల్లూరు వెళ్ళారు. అప్పటి కప్పుడే చెరుకు రవాణా బంద్ చేయాలని నిర్ణయించి రైతు సంఘాల నాయకులు గ్రామాలకు సమాచారం ఇచ్చారు. కొందరు అక్కడే ఉండి రాత్రి లారీలు ఫ్యాక్టరీ లోపలికి వెళ్ళకుండా అడ్డుకున్నారు. ఉదయం కల్లా చెరుకు లారీలు ఫ్యాక్టరీ లోపలికి వెళ్ళకపోతే క్రషింగ్ నిలిచిపోతుంది. యాజమాన్యం ఒత్తిడితో పోలీసులు పెద్ద సంఖ్యలో వచ్చి రైతులపై, రైతు సంఘాల బాధ్యులపై దౌర్జన్యం చేశారు. సత్తుపల్లి, తిరువూరు రహదారులు. రెండు వైపులా భారీగా లారీలు నిలిచి ఉన్నాయి. గ్రామాల నుంచి రైతులు ఇంకా చేరుకోలేదు. రైతులు చాలా పరిమిత సంఖ్యలో ఉన్న కారణంగా అపిన లారీలు వదిలేసే పరిస్థితి ఏర్పడిరది. ఇంతలోనే ముసలమడుగు గ్రామం నుంచి వ్యాన్లో 40 మంది రైతులు. వచ్చారు. వారిని వెంటపెట్టుకుని వచ్చిన ఓ పెద్దమనిషి.. మొదట ఒక్కడిగా పోలీసులను ఎదిరించి కదిలే లారీల వైపు కర్ర పట్టుకుని వేగంగా వెళ్ళి రైతులు అంటే లెక్కలేదా..? అంటూ బిగ్గరగా అరుస్తూ లారీలను కదలనీయలేదు. ఇంతలో రైతుల సంఖ్య కూడా పెరగడంతో పోలీసు అధికారులు అలోచనలో పడిపోయారు. యాజమాన్యానికి. చర్చలు జరపండి అంటూ సలహా ఇచ్చారు. చర్చలు పూర్తి అయ్యేవరకు లారీలు కదిలేది. లేదని స్పష్టం చేసి చర్చలకు వెళ్ళారు. చర్చలు 10 గంటల నుంచి 12 గంటల వరకు జరిగినా ఫలితం లేదు, పోలీసులకు యాజమాన్యం మొండి వైఖరి అర్ధమై రైతులపై సానుకూలత ఏర్పడిరది. సాయంత్రం వరకు ఒక లారీ కూడా ఫ్యాక్టరీలోకి వెళ్ళకుండా కర్ర పట్టి గస్తీ కాసిన ఆ పెద్ద మనిషిని, ఆయన వెనుకున్న రైతులను పోలీసులు శతవిధాలా ప్రయత్నించినా అడ్డుకోలేక పోయారు.. ఎట్టకేలకు యాజమాన్యం సాయంత్రం మరోసారి చర్చలకు పిలిచి రైతు సంఘం డిమాండ్ చేసిన ధర ఇవ్వటానికి అంగీకరించి, రాతపూర్వక ఒప్పందం చేసుకుంది. ఆరోజు ఉదయం 8. గంటలకు ముసలమడుగు రైతులను తీసుకొచ్చి, ఉద్యమంలో













కాలుదువ్వి కర్షకుల పక్షాన కర్రపట్టుకుని పోరాడిరది మరెవరో కాదు.. కా. నర్వనేని సత్యనారాయణ, అలియాస్ సత్యం గారు. అలియాస్ శేషయ్యగారి అబ్బాయి. ఆ నాడు ఆయన ఆలా ఉద్యమించకపోయినా, అక్కడకు రైతులను తీసుకు రాకపోతే చెరుకు రైతులందరూ నష్టపోయేవారు. ముసలమడుగు తదితర గ్రామాల రైతులను కదిలించి ఉద్యమాన్ని విజయ చేయడంలో సత్యంగారి పాత్ర వెలకట్టలేనిదని నేటికీ గుర్తుచేసుకుంటారు..

## నిస్వార్థంలో నిగ్గుతేలిన అగ్గిలాంటోడు కా.నర్వనేని సత్యం

ప్రతి జననానికి మరణం అనివార్యం.. జనన మరణానికి మధ్య తను నమ్మిన సిద్ధాంతం కోసం.. తన ప్రాంత పేద ప్రజల కోసం తపించి జనం కోసం శ్రమించి కడవరకు ఎర్ర జండా చేబూని సమాజం కోసం నిలిచిన నర్వనేని సత్యనారాయణ తన జీవితం నేటి తరానికి ఆదర్శం. కమ్యూనిస్టుపార్టీలో మణిపూసలా చివరి శ్వాస వరకూ మార్క్సిస్టుపార్టీ నీడలో కొనసాగిన ఆయన ఆశయం ఎంతో మహోన్నతమైందని పలువురు కీర్తిస్తుంటారు. కామ్రేడ్ నర్వనేని వ్యవసాయ కార్మికుల కోసం అలుపెరగని పోరు రగిల్చి, వారికి అండగా నిలిచారు. రైతుల కోసం, విద్యార్థి యువజన విభాగానికి మార్గదర్శి గా , ఎత్తిన ఎర్ర జండా దించకుండా. కష్టాలు... నష్టాలకు ఎదురీది, ఆదర్శ మార్క్సిస్టుగా కీర్తి గడిరచాడు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం ఎంతోమంది త్యాగధనులను, సమరయోధులను, నిస్వార్థ ప్రజా నాయకులను, ఆదర్శ ప్రజా ప్రతినిధులను అందించింది. ఆ త్యాగాల బాటలో పయనించిన రెండో తరం మార్క్సిస్టు ఎర్ర సైనికులలో కమ్యూనిస్టు ఆణిముత్యం కామ్రేడ్ నర్వనేని సత్యనారాయణ. కార్యకర్తలు, ప్రజలు ఆప్యాయంగా ప్రేమతో పిలిచే పేరు సత్యం గారు భౌతికంగా దూరమైనా ఆయన పోరాట పటిమ ఎన్నటికీ చెక్కుచెదరదు..

## ఊహ తెలిసిన నాడే ఉద్యమం వైపు అడుగులు..

ఖమ్మం జిల్లా వైరా మండలం, ముసలమడుగు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించిన నర్వనేని సత్యం గారు నిగర్వి. తన తండ్రి కా నర్వనేని శేషయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలం నుండి కమ్యూనిస్టు ఉద్యమానికి కా.బోడేపూడి, కా.గరిడేపల్లి తదితర నాయకులకు సహాయ సహకారాలు అందించటమే కాకుండా తన గ్రామంలో పార్టీకి అండగా నిలబడ్డాడు. చిన్నతనం నుండే తన తండ్రి ప్రభావంతో కా సత్యం కమ్యూనిస్టు ఉద్యమంతో పాటే ఎదిగాడు. యువకుడిగా, పార్టీ, ప్రజా సంఘాల కార్యక్రమాలలో, ఎన్నికల ప్రచారంలో, మహాసభల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించాడు. ఆ ఒరవడి యువకుడిగా మాత్రమే కాదు, 80 సం.ల వయస్సులోనూ చనిపోయే చివరి రోజు వరకు కొనసాగించిన విరామ మెరుగని ప్రజా సైనికుడు కా నర్వనేని..కాంగ్రెస్ పాలనలో ఖమ్మం జిల్లాలో మార్క్సిస్టు పార్టీ పైన తీవ్రమైన నిర్బంధకాండ కొనసాగింది. ప్రత్యేకించి మధిర నియోజకవర్గంలో గ్రామాలలో భూస్వామ్య పెత్తందారులు దాడులు, దౌర్జన్యాలు సాగిన కాలం. ఆ కాలంలో తన గ్రామంలో మార్క్సిస్టు పార్టీని బలంగా నిర్మించటానికి ఎన్నో ఒత్తిళ్ళు, నిర్బంధాలు ఎదుర్కొన్నాడు. కా. సత్య, పద్మావతి దంపతులకు ముగ్గురు కుమారులు వెంకటరావు, శ్రీనివాస్, సుధాకర్, ఒక కుమార్తె రాజేశ్వరి ఉన్నారు.

## ప్రజాప్రతినిధిగా తిరుగులేని విజయం..

తన గ్రామం ముసలమడుగుతో పాటు నాలుగు గ్రామాల పరిధిలో ఏర్పడిన ఎం.పి.టి.సి. స్థానానికి కా.నర్వనేని సత్యం గారు పోటీచేసి విజయం సాధించాడు. ప్రజా ప్రతినిధిగా ఈ నాలుగు గ్రామాలతో పాటు, మండల వ్యాపితంగా ప్రజా సమస్యలపై మండల పరిషత్ సమావేశాలలో గళం వినిపించాడు. అధికారులను నిలదీసేవాడు.. రైతు సంఘం మండల కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, మధిర, వైరా డివిజన్, జిల్లా కమిటీలకు ఎన్నికై నిరంతరం రైతాంగ సమస్యల పరిష్కారానికి రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా రైతాంగాన్ని ఐక్యం చేసి అనేక ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాడు. సుదీర్ఘకాలం (చనిపోయే నాటి వరకు) రైతు సంఘం నిర్మాణంలో ఉండి క్రియాశీలకంగా పనిచేసిన అతి కొద్ది మందిలో ఒకరు కా సత్యం. పార్టీలో శాఖ కార్యదర్శిగా, మండల కార్యదర్శివర్గంలోనూ, మధిర, వైరా డివిజన్ కమిటీలలోనూ దీర్ఘకాలం పనిచేశాడు. యువకులను నాయకత్వ స్థానాలలోకి రావటానికి వీలుగా 65 సం.లు నిండిన వారు పార్టీ కమిటీల నుండి రిలీవ్ కావాలనే పార్టీ నిర్ణయాన్ని స్వాగతించి అమలు చేయటమే కాదు, పై

కమిటీలలో ఉన్నపుడు ఎలా పనిచేశాడో, అంతకంటే చురుకుగా పనిచేశాడు.. తన అభిప్రాయాలను కమిటీలలో మాత్రమే నిర్మొహమాటంగా తెలియజేసేవాడు. తను ఎంతగా విభేధించిన విషయమైనా, పార్టీ నిర్ణయించినపుడు ఎటువంటి తటపటాయింపులు. లేకుండా వంద శాతం అమలుచేసి ఉక్కు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచాడు. కార్యకర్తలను ప్రోత్సహించటంలోనూ, ఆదరించటంలోనూ ముందుండేవాడు. తనకంటే ఎంతో చిన్నవాళ్ళు, లేదా సామాజికంగా బలహీనవర్గాల నుండి వచ్చినవారు నాయకత్వ స్థానాలలోకి వచ్చి వారు యిచ్చే ఆదేశాలను, నిర్ణయాలను అమలు చేయటంలో ఎటువంటి భేషజాలు లేకుండా అమలు చేశారు.

## కుల వివక్షను కూకటి వేళ్లతో పెకిలించి వేశాడు..

మార్క్సిజాన్ని తనువంతా నింపుకున్న సీనియర్ నేత కా. నర్వనేని, తాను ధనికవర్గంలో, అగ్ర కులంలో పుట్టినప్పటికీ, పేదలు, దళితులతో మమేకమై వారి హక్కుల కోసం, కూలి రేట్ల పెరుగుదల కోసం పోరాడాడు. కుల వివక్షను వ్యతిరేకించాడు. తన గ్రామంలో దళితులను దేవాలయంలోకి రానివ్వకుండా అగ్ర కులాలు అడ్డుకుంటే దానికి వ్యతిరేకంగా పోరాడి దేవాలయంలోకి దళితులకు ప్రవేశం కల్పించిన ఘనత కా సర్వనేనిది. వైరా పట్టణంలో గత 7 సం.లుగా ప్రతి నెల నిరంతరాయంగా కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరానికి 80 సం.ల వయసును లెక్క చేయకుండా వాలంటీర్ గా పనిచేయడం ఆయన ప్రజాసేవకు నిదర్శనం. 60 సంవత్సరాలుగా పార్టీ సభ్యత్వం కలిగి ఉండటమే కాదు, అందరి కంటే ముందుగా లెవీ చెల్లించి సభ్యత్వం రెన్యువల్ చేయించుకొనేవాడు. పార్టీ సభ్యుడు నిర్వర్తించే ఐదు అంశాలను తు.చ. తప్పకుండా అమలు చేసిన ఉత్తమ కమ్యూనిస్టు ఆయన. ఆకలి, అసమానతలు, అణచివేతలు లేని సమ సమాజం కోసం.. ఆయన మార్క్సిజాన్ని విశ్వసించాడు. మార్క్సిస్టు పార్టీ జెండా ఎత్తుకొని ఎర్ర బాటలో 80 వసంతాల వయస్సును లెక్క చేయక నవ యువకుడిగా ముందుకు సాగాడు. ఎన్ని ఆటుపోట్లు, ఎదురు దెబ్బలు, అపజయాలు ఎదురైనా వెనుదిరగక సాగిన సైనికుడు. తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు నిలిచినవాడు. తన బాటలో తన కుటుంబ సభ్యులందరినీ నడిపించిన నర్వనేని మన అందరికి ఆదర్శ కమ్యూనిస్టు.

## అంతలోనే కాటేసిన అకాల మృత్యువు..

కమ్యూనిస్టు పార్టీ లోకి ఆ తరం రావడం సహజం 80 సంవత్సరాల వయసు వరకు క్రియాశీలక కమ్యూనిస్టుగా జీవించటం నర్వనేని నిర్మాణ నిబద్ధతకి నిదర్శనం. సత్యం గారి మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆగస్టు 14వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల వరకు సీనియర్ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు, బోడపట్ల రవీందర్ మరికొందరు కామ్రేడ్స్, సత్యంగారితో చాలా సరదాగా గడిపారు.. అప్పుడే చిరు జల్లు ప్రారంభం కావడంతో ఇంటికి జాగ్రతగా వెళ్ళండి, మరుసటి రోజు ఆగస్టు 15 ఆదివారం వైద్య శిబిరం వద్ద జాతీయ జెండా మీరు ఆవిష్కరణ చేయాలి అంటూ ఉదయం 8 గంటలలోపు ఆఫీస్‌కి రండని సత్యం గారికి వైరాలో తోటి కామ్రేడ్లు వీడుకోలు చెప్పారు. అవే సత్యం గారితో చివరి మాటలు అవుతాయని వారు ఊహించలేదు. జాతీయ జెండా ఎగురవేయవలసిన సత్యం గారి మృతదేహంపై ఆగస్టు 15 ఉదయం 8 గంటలకు ఎర్ర పతాకం ఉంచవలసి వచ్చిందని వైరా కామ్రేడ్లు నేటికీ గుర్తుచేసుకుంటున్నారు. సత్యంగారి మరణవార్త తెలియగానే యావత్ రాష్ట్రంలోని ఆయన అనుచరులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు నిర్ఘాంతపోయారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబుతో పాటు వేలాది మంది కార్యకర్తలు సత్యంగారి మృతికి కన్నీటి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## పేదల పక్షపాతం, ఆశయాల అంకిత భావం..కా.సత్యం గారు: సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**కా.సత్యనారాయణ మరణం పార్టీకి, ఉద్యమాలకు తీరనిలోటు. నేను వైరా ప్రాంతంలో ఎక్కడ పార్టీ కార్యక్రమాలకు హాజరైనా అక్కడ తప్పకుండా కనపడేవారు. ఆయనను చూడగానే అదోరకమైన ఆహ్లాదం కలిగేది. ఎంతో ఆప్యాయంగా పలకరించేవారు. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడేవారు. పార్టీ నిర్ణయాన్ని వేదవాక్కుగా పాటించేవారు. మంచి కమ్యూనిస్టుకు ఉండాల్సిన ముఖ్యమైన లక్షణాలు, వర్గదృష్టి, సిద్ధాంత నిబ్బతత, అన్నీ మేళవింపు కా.సత్యంగారిలో స్పష్టంగా కనిపించేవి. కులాధిపత్యం పాతుకుపోయిన రోజుల్లో దోపిడీ, దురాచారాలకు వ్యతిరేకంగా తను విశేషంగా పోరాడారు. కుటుంబ బాధ్యతలు ఎన్ని ఉన్నా వాటన్నింటికన్నా మిన్నగా పార్టీ బాధ్యతలు నిర్వర్తించాలనుకునేవారు.**

## మార్క్సిస్టు సైనికుడు కామ్రేడ్ నర్వనేని సత్యం: నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి



**ఎర్రజెండా నీడలో తన జీవితాంతం పెరిగిన సత్యం గారు మార్క్సిస్టు పార్టీకి తిరుగులేని సైనికుడు. కా.సత్యం గారి జీవితం నేటి తరానికి ఆదర్శం. ఆయన తన తుదిశ్వాస వరకూ నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన మార్గదర్శి. ఆయన ఆశయాలు ఎన్నటికీ ఆచరణీయమే. ఎన్నో ఉద్యమాలను నిర్మించి, పేదలు, కష్టజీవుల పక్షాన అలుపెరగని పోరు సాగించారు. మార్క్సిస్టు పార్టీ అభివృద్ధికి తనవంతుగా శక్తి వంచన లేకుండా కృషిచేసిన ధీశాలి. కష్టాలు, నష్టాలను లెక్క చెయ్యకుండా పార్టీ సిద్ధాంతం కోసం పరితపించిన మార్క్సిస్టు మణిపూస. ధనిక రైతు కుటుంబంలో పుట్టి జీవితాంతం పేదలకోసమే పనిచేసిన నిఖార్సయిన అగ్గిలాంటోడు కా. సత్యం గారు.**

## కమ్యూనిజంలోని గొప్పతనాన్ని రుచిచూపించాడు మా నాన్న: సీనియర్ జర్నలిస్టు వెంకటరావు, (కా.సత్యంగారి తనయుడు)



**మాకు గుర్తు వచ్చేసరికే మా నాన్న సత్యం గారు సిపిఎం కార్యక్రమాలలో పూర్తిగా తలమునకల్కై ఉన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా మాకు రోజులో కొంత సమయం కేటాయించే వారు. ఆయన మా పాఠశాల విద్య నుండే మాకు అభ్యుదయ సాహిత్యం కొనిపెట్టి చదవించే వారు. తెలంగాణ సాయుధ పోరాట గాధలు, రష్యన్ విప్లవ చరిత్రలు మరెందరో పోరాట వీరుల కథలు వినిపించే వారు. పార్టీ క్లాసులు, మీటింగులకు వెళ్లడానికి ప్రోత్సహించే వారు. చాలా సందర్భాల్లో ఆయన మమ్మల్ని మీటింగులకు తీసుకుని వెళ్లేవాడు. మా చదువుల ఎంపికలో మాకు పూర్తి స్వేచ్ఛ ఉండేది. మేము ఏం చదవాలనే విషయంలో ఏనాడూ ఆయన అభిప్రాయాలను మా మీద రుద్దటానికి ప్రయత్నించ లేదు. మేము ఏద్కెనా ఒక కోర్సు ఎంచుకొని చదువుతామంటే దాని మంచి చెడులు అడిగి తెలుసుకునే వారు.**

## ఆణిముత్యం లాంటోడు కా.సత్యం గారు...బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి



**రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికుల పక్షాన అలుపెరగని పోరాటాలు సాగించిన ఆణిముత్యంలాంటి మార్క్సిస్టు కా.సత్యంగారు. ఎర్రజెండా గుండెల్లో ఒదిగిన వాడు.. పోరాటాల జెండాను ముద్దాడిన వాడు. ఒక్కరోజ్కెనా, ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బ్రతికితే ఆ గొప్పతనం తెలుస్తుందని ప్రతీ ఒక్కరికీ గుర్తుచేసిన ధీశాలి. ఆయన మరణం ఉద్యమాలకు తీరలిలోటు. ఆయన ఆశయాలు ఎన్నటికీ ఉన్నతమైనవే. ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయం. ఆయన లేకున్నా ఆయన నిలబెట్టిన ఎన్నో ఉద్యమాలు ఎగిరే ఎర్రజెండా రూపంలో మన కండ్ల ముందు కదలాడుతూనే ఉంటాయి. జోహార్. కా.సత్యంగారు.**